**విజయానికి పునాది అపజయమే**

-టీవీ యాంకర్, కార్పొరేట్ మోటివేటర్ కె.వి.ప్రదీప్

**-గెలవాలనే సంకల్పం ఉంటే విజయం సులభం**

-కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి

**-శివాని విద్యా సంస్థల పేరెంట్స్ మీటింగ్, ఒరియెంటేషన్ ప్రోగ్రాం**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి(మహేందర్), సెప్టెంబర్ 14:**




నిజమైన విజయం అపజయాలను అధిగమించినప్పుడే వస్తుందని టీవీ యాంకర్, కార్పొరేట్ మోటివేటర్ కె.వి.ప్రదీప్ అన్నారు. చింతగట్టులోని ఎంటిఆర్ గార్డెన్స్ లో ఆదివారం శివాని విద్యా సంస్థల ద్వితీయ సంవత్సర విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పేరెంట్స్ మీటింగ్, ఒరియెంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె. వి. ప్రదీప్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి కఠిన పరిస్థితి మీ బలాన్ని పరీక్షించడానికి వస్తుంది అని, ప్రతి అనుభవం ఒక పాఠం అని, ప్రతి కష్టం విజయానికి పునాది అవుతుందని పేర్కొన్నారు. "మీ కష్టం మీకు దారి, మీ ఆశయం మీకు దిక్సూచి" అని ఆయన వివరించారు. అనంతరం కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి మాట్లాడుతూ, గెలవాలనే సంకల్పం ఉంటే విజయానికి ఎక్కువ సమయం పట్టదని తెలిపారు. జీవితంలో ప్రతి క్షణం మిమ్మల్ని ముందుకు నడిపించే విజయం మీ కోసం ఎదురు చూస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్లు అత్యున్నత ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, ఉపాధ్యాయులను అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.